



అరవింద పొద్దుటి నుంచీ ఎందుకో అనీజీగా ఉంటోంది. తెల్లారి అప్పుడే మూడు గంటలయింది.

అసహనంగా హాల్లో అటూ ఇటూ తిరుగుతున్న అరవింద అలమార్లో ఉన్న అలారం టైంపీసు కేసి చూసింది. తొమ్మిదయింది. మళ్ళీ వీధిలోకి వెళ్ళి చూద్దామనుకుంది.

అప్పటికప్పుడే ఏ యిరవై సార్లో వీధిలోకి వెళ్ళి చూసివచ్చి ఉంటుంది.

అయినా ఆతృత ఆగక వీధి తలుపు తీసి వాకిట్లోకొచ్చింది.

ఆ వేళ వీక్లీ వచ్చే రోజు. అందులో సీరియల్ కోసం అంతగా ఆరాటపడి పోతోంది అరవింద.

అందుక్కారణం లేకపోలేదు. ఆ సీరియల్ రాస్తున్నది. ఆంధ్రుల ఆరాధ్య అభిమాన రచయిత్రులలో ఒకరు మాత్రం కాదు.

ఒక్క సంవత్సరకాలంలోనే రచయితగా గుర్తింపుకొస్తున్న కొత్త యువరచయిత.

మగవాళ్ళే రాసి ఆడపేర్లు పెట్టుకుని చెలామణీ కావాలనే (అతనికి) అభిలాష లేదు. అందుకే స్పష్టంగా తన పేరుతోనే పత్రికల్లో రచనలు చేస్తున్నాడు.

ఈ సంవత్సర కాలంలో అతను రాసినది మహా అయితే ఓ అయిదు కథలూ, ఓ సీరియలూ. ఇప్పుడు వీక్లీలో పడుతున్నది రెండో సీరియలు!

అందుకనే అతనంటే ఇంకా చాలా మంది పాఠకులకు గుర్తు రాకపోవచ్చును.

అలాంటప్పుడు మరి అరవిందకు అతనంటే యెందుకు అభిమానం పుట్టుకొచ్చిందీ!

అతనేమన్నా కాలేజీమేటా?

అరవింద కాలేజీలో చదవడం లేదు. అసలు కాలేజీలో చేరనన్నా చేరలేదు.

అయితే హైస్కూలు చదువుతో ఆగిపోయి అప్పుడే అయిదేళ్ళవుతోంది. పెళ్ళి చేద్దామనుకుంటూనే తండ్రి అరవిందను కాలేజీలో చేర్పించలేదు. పెళ్ళీ కుదరలేదు. చదువూ సాగలేదు.

అరవింద కథలు రాయదు. కాని కథలు చదువుతుంది. అరవిందకు కథలు రాయాలని లేదు. కాని కథలు చదువుతుంటే మాత్రం

**సంభాషణ ఎలా ప్రారంభించాలో అర్థంకావటంలేదు అరవిందకు. అతనితో పరిచయం చేసుకోవాలన్న ఆరాటమేతప్ప తీరా కలుసుకున్నాక ఏం మాట్లాడాలో ఆలోచించుకోలేదు అరవింద అనుకోకుండా ఓ ఫ్రెండుద్వారా అతని, తన అభిమాన రచయిత అడ్రసు సంపాదించింది**

ఈ కథ ఇలా కన్నా అలా బాగుండేదేమో అని అప్పుడప్పుడు అనుకుంటూంటుంది.

అరవింద దాదాపు అన్నికథలు చదువుతూ వుంటుంది. అన్ని పత్రికలు కొనే స్థోమత లేదు గాని. లేకపోతే ఈనాడు మార్కెట్లో కొచ్చే ప్రతీ కథల పత్రిక కొని చదివేదే! అందుచేత అక్కడా అక్కడా అడిగి తెచ్చుకున్న పత్రికలూ, అరువు పద్ధతిని రోజుకు అయిదు పైసల చొప్పున పేపరు కుర్రాడు ఇచ్చే పత్రికలు, తప్పకుండా క్రమం తప్పకుండా చదువుతుంది.

ఆ రోజు వీక్లీ రావాలి. మామూలుగా ఏడు, ఎనిమిది మధ్య పేపరు కుర్రాడు వచ్చి ఇచ్చేవాడు. ఆ రోజు తొమ్మిదయినా యింకా పేపరుకుర్రాడు రాలేదు.

అందుకే అరవింద ఆ పొద్దు అలా అనీజీగా వుంది. వీధిలో కొచ్చిన అరవిందకు పేపరుకుర్రాడు కనబడలేదు. కానీ గుమ్మం పక్కన అరుగువారగా నీడలో నిలబడ్డ ఓ ముప్పయేళ్ళ మనిషి కంటపడ్డాడు.

నలిగిపోయిన పాంటు. మాసిపోయిన టెరీకాటన్ స్లాకు, అరిగిపోయిన హవాయిచెప్పులు, సోడాబుడ్డి కళ్ళద్దాలు. చేతిలో ఓ కాకిగుడ్డ సంచి సంచిలో ఏవో కాగితాలు, అతని ఆకారం చూడగానే అరవిందకు చిరాకు కలిగింది. అతని వేషం అతని లేమిని సూచిస్తోంది. అలాటి స్థితిలో మనుష్యులను చూడ్డం అరవిందకు ఇష్టంలేదు. అలాగని చెప్పి అరవిందేం లక్షాధికారి బిడ్డ కాదు. సామాన్య కుటుంబానికి చెందిన మధ్యతరగతి యింటి కూతురే! ఐతే ఏం? అది సహజం! ప్రతివ్యక్తికి తనకన్న కొంచెం దిగువ స్థాయిలో వున్న వ్యక్తినిచూస్తే చిరాకు, అసహనం, అసౌకర్యం కలగడం సహజం!

అందుకే అతనంటే అరవిందకు జాలి కలిగినా అదో రకమైన ఏవగింపు కల్గింది.

మనకు ఇష్టంలేని వాటిని మన కళ్ళెదుట ఉండటాన్కి మనం ఒప్పుకోము.

అందుకే అరవింద అతన్ని అక్కడినుంచి అవతలకు పంపేయాలనుకుంది.

"ఏయ్! మిస్టర్?" అంటూ పిలిచింది.


ఆ వ్యక్తి తననే పిలిచిందా అన్నట్లు అనుమానంగ అరవిందకేసి చూశాడు.

"నిన్నే మాట్లాడవేం?" అంది అరవింద.

"నన్నా? పిలిచారా!" అన్నాడు.

"అవును. ఇక్కడెందుకు నుంచున్నావు?"

"ఏం లేదమ్మా! ఎండగా వుందని బస్సు




కోసం" అంటూ కథకు అవసరమయే పాయింట్లలా రెండు మాటలు చెప్పాడు.

అరవింద ఇంటికి ఓ అరవై గజాల దూరంలో బస్సు స్టాపుంది. అందరూ అక్కడే నిలబడతారు బస్సుకోసం. కాని ఈ వ్యక్తి మాత్రం తన ఇంటి అరుగుపక్కన నిలబడ్డాడు.

అతని సమాధానం విన్నాక అరవింద ఇంకేం మాట్లాడలేకపోయింది. అయిష్టంగానే తలుపు వేసేసి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

మళ్ళీ టైము చూసింది. తొమ్మిది అయిదయింది. ఇంకా పేపరు కుర్రాడు రాలేదు. వీక్లీ రాలేదు. ఆ సీరియల్ చదవకపోతే అరవిందకు ఎలాగో ఉంటుంది. ముఖ్యంగా ఆ కొత్త రచయిత సీరియల్ అంటేనే అంత అభిమానం ఎందుకు కలిగిందో మరి?

ఆ సీరియల్‌లో లంకంత భవంతులూ, పెద్దపెద్ద తోటలూ, ఎస్టేటులూ, ఏసేట్లుచూసే ధర్మయ్యలాంటి మేనేజర్లూ, అపరంజి బొమ్మలాంటి హరిణీ పేరుగల ధర్మయ్య కూతురూ వీటన్నిటికీ అధికారి అనతగ్గ ఆరడుగుల ఆజానుబాహుడయిన అందగాడు. ఖరీదయిన సూటు, రిమ్‌లెస్ గోల్డుఫ్రేం కళ్ళజోడు, చేతిలో ఖరీదైన సిగరెట్టుటిన్ను. వీటన్నిటిని భరించడం కోసమే అన్నట్టు పడవలాంటి ఓ పెద్ద చెవర్‌లెట్ కారూ, ఇంకా యింకా.... ఆయనగారు ఈ తోటలూ, పొలాలూ చూసుకునే నెపంతో ధర్మయ్యగారి కూతురు హరిణికోసం వచ్చేడంతే గదిగదికీ డ్రస్సింగ్ టేబులూ, బాత్ రూమూ ఇంకా.... ఇంకా సకలాధునిక సౌకర్యాలూగల ఓ బంగళా.... ఇలా యిలా యెన్నెన్నో (అ) సహజ దృశ్యాలు అందులో లేవు.

అందుకే అరవిందకు అతని సీరియల్ అంటే అభిమానం! ఈ రచయిత నేల విడిచి సాము చేయడంలేదు

ఊహాలోకంలో విహరించే వ్యక్తులగురించి రాయడంలేదు. ఈ సమాజంలో యీనాడు నూటికి కోటికి ఎక్కడో ఒక్కరే వున్న అలాంటివాళ్ళ గురించి రాయటంలేదు.

ప్రతినిత్యం మన కళ్ళెదుట మసలే వ్యక్తుల గురించి, వాళ్ళ సమస్యలగురించి, ఆ సమస్యలకు పరిష్కార మార్గాలు ఎలా వుంటే బాగుంటుందో సూచిస్తూ రాస్తున్నాడు.

అందుకే ఆ రచయితంటే అరవిందకు అంత ఇష్టం.

"పేపర్!" అన్న కేకతో అరవిందకు ప్రాణం లేచివచ్చింది.

ఒక్క అంగలో లాంగ్‌జంప్ చేసినట్లు ఎగిరి వీధి గుమ్మంలోకి వచ్చి తలుపు తీసింది.

పేపర్‌బోయ్ యిచ్చిన వీక్లీ పుచ్చుకుని

ఆత్రంగా సీరియల్ పేజీలు తిప్పుతూ లోపలి కొచ్చి మంచంమీద వాలింది. క్షణంలో సీరియల్‌లో లీనమైపోయింది.

* * *

"నమస్కారమండీ!"

"నమస్కారం! మీరు...."

"నా పేరు అరవింద. మీ రచనలనభిమానించే ఓ పాఠకురాల్ని!"

"అలాగా! రండి కూర్చోండి!"

అరవింద కూర్చుంది. చుట్టూ కలియ చూసింది. ఇంట్లో ఎవరూ వున్నట్టు లేదు. అతను కూర్చున్న గదిలో అలమార్లో ఏవేవో పుస్తకాలు, కాగితాలు, సిరాబుడ్డి, రాసేసిన కాగితాలు, అతను కూర్చున్న కుర్చీ పక్కన రాసుకునేందుకు ఉపయోగించే అట్ట. పక్క గదిలోకి చూస్తే ఓ కిరసనాయిలు స్టౌ, స్టీలు గిన్నెలు రెండు మూడు, మంచినీళ్ళ కూజా బిందె, ఓ మడత మంచం, ఓ చిన్న సూట్ కేసు. అంతా బ్రహ్మచారి కొంపలా వుంది. సంభాషణ ఎలా ప్రారంభించాలో అర్థం కావటంలేదు అరవిందకు. అతనితో పరిచయం చేసుకోవాలన్న ఆరాటమే తప్ప, తీరా కలుసుకున్నాక ఏం మాట్లాడాలో ఆలోచించుకోలేదు అరవింద. అనుకోకుండా ఓ ఫ్రెండుద్వారా అతని- తన అభిమాన రచయిత అడ్రసు సంపాదించింది. ఓ సాయంత్రం అతనిని కలుసుకొందామని వచ్చింది.

"ఏమిటలా చూస్తున్నారు? ఇల్లంతా ఇంత చీదరగా వుందేమిటా అనుకుంటున్నారా?"

"అబ్బే!.... అబ్బే!!.... అది కాదు. ఇంట్లో యెవ్వరూ...." అంటూ అర్థోక్తిగా ఆగిపోయింది.

"ఎవ్వరూ లేరు. అందరూ పోయారు. ఒంటరి గాడ్ని"

"అయ్యో పాపం!" అంది అప్రయత్నంగా.

మళ్ళీ మౌనం.

"నేనొచ్చి మిమ్మల్ని బాధపెడ్తున్నానేమో!" అంది అరవింద.

"అబ్బే! అదేం లేదు. నేనే సిగ్గుపడుతున్నాను"

"అదేం? ఎందుకని?"

"ఏంలేదు. నా రచనల్ని అర్థం చేసుకొని అభిమానించే వ్యక్తి ఒక్కరయినా వున్నారని తెలిసి, ఆ వ్యక్తి వచ్చినపుడు కనీసం కాఫీయన్నా...."

"భలేవారే! బాధపడకండి. నేను కాఫీకోసం రాలేదండోయ్! మిమ్మల్ని పరిచయం చేసికోవాలని"

"చాలా సంతోషం"

"మీరు ఎక్కువగా రాయటంలేదు. ఎందుచేత? తీరికలేకా? రాయలేకా?"

"మీ రెండో పాయింటే కరెక్టు. రాయలేకనే! ఏదో ఒకటి రాసి పారేసి అచ్చోసిన ఆబోతులా అచ్చులోకి పంపేసి ప్రజలమీదకు తోలడం ఇష్టంలేకనే"

"బాగా చెప్పారు. అందుకే మీరంటే నాకు యిష్టం" అనేసి గబుక్కున నాలిక్కరుచుకుంది.

"సారీ! నా ఉద్దేశం మీ రచనలంటే-అని నా ఉద్దేశం" అంది మళ్ళీ.

"ఫర్వాలేదులెండి!"

"మళ్ళీ కొత్త సీరియల్ ఏమన్నా రాస్తున్నారా?"

"ఇదిగో! సగం రాశాను. అక్కడ ఆగిపోయింది"

"ఏం? ఎందుకని? సీరియల్ అంతా ముందు అనుకుని రాయరా?"

"అలాగే రాస్తాను. కాని ఈ సీరియల్‌లో సగం రాశాక అనుకోకుండా ఓ మలుపు తిరిగింది. పరిష్కారం ఎలా చేస్తే బాగుంటుందానే ఆలోచనలో పడ్డాను" అంటూ కాగితాలు అరవిందకు అందించాడు.

క్షణంలో చదివేసింది అరవింద. అంతే!

మరుక్షణంలో ఆమె కళ్ళల్లో ఏదో మెరుపు చూశాడతను.

"ఇలా మారిస్తే ఎలా వుంటుందంటారు?" అంటూ ఆ సీరియల్‌ను ఎలా మార్చి ముగిస్తే బాగుంటుందో తన అభిప్రాయం చెప్పింది అరవింద.

ఆశ్చర్యపోయాడు అతను.


అరవింద చెప్పినట్లు సీరియల్ ముగిస్తే అద్భుతంగా వుండి తీరుతుంది.

"ఎలా వుందంటారు?" అంటూ అడిగింది అరవింద.

"బ్రహ్మాండంగా వుంది. మీరు కథలు చదువుతారనే అనుకున్నాను. కానీ నాకన్నా అద్భుతంగా రాయగలరు"

—నేరెళ్ళ కృష్ణమూర్తి

ఎలా ?






మాజిక్

లండన్ వెళతారు లంబు, జంబులు వాళ్ళ గౌరవార్థం పెద్ద విందు ఏర్పాటు చేశారు.

ఎవరికీ తెలీకుండా రెండు బంగారు స్పూన్‌లు జేబులో వేసుకుంటాడు లంబు అది జంబు కంటపడుతుంది!

"డియర్ ఫ్రెండ్స్! నేనో చిన్న మాజిక్ చేస్తాను....చూడండి. నా జేబులో ఈ రెండు స్పూన్‌లు వేసుకుని లంబు జేబులో నుండి తెప్పిస్తాను" అని లంబు జేబులో వున్నవి బైటకి తీశాడు జంబు

—శేష. ప్రసాద్ (అనంతపూర్)



**పెళ్ళయితే?**

"ఏమే ఉమా! పెళ్ళికి వప్పుకున్నావట!" ఆశ్చర్యంగా అడిగింది రమ.

"అవునే, ఇంట్లో అమ్మ ఆ పనీ ఈ పనీ చెప్పి చంపుకుతింటోంది. పెళ్ళయితే ఎంచక్కా ఆయన వంటపని చూసుకుంటారు నేను హాయిగా నవల్సు రాసుకోవచ్చు" అంది ఉమ.

—ఆర్.ఎమ్. రవీంద్ర (బొంబాయి)

"అబ్బే! నేనసలు రాయలేనండీ! కానీ మీరన్నట్లుగా అలా రాస్తే బాగుంటుందనే అయిడియాలు వస్తాయి నాకు"

"అయితే ఇంకేం! మీరు అయిడియాలిస్తూండండి! నేను రాసేస్తుంటాను. మనిద్దరం కలిసి పోతే...." ఈసారి అతను నాలిక్కరుచుకున్నాడు, తొందరపడి అలా అన్నందుకు.

"ఫర్వాలేదులెండి!" అంది సిగ్గుతో తల వంచుకుని.

ఈసారి యిద్దరూ ఒక్కసారే నవ్వేశారు.

"అరవిందా! నాకంత అదృష్టమా! నువ్వు నువ్వు...."

"నిజంగా నాకంత అదృష్టమాండీ!"

* * *

"ఏమిటే వీధి తలుపులు తీసి గదిలో మంచంమీద పడుకుని నిద్రపోతున్నావు?" అంటూ తల్లి లేపేదాకా అరవింద అందమైన అలాంటి కల కంటూనే వుంది.

"అబ్బే! లేదమ్మా!" అంటూ గబుక్కున లేచి వీక్లీ పక్కన పడేసి, తనలో తనే నవ్వుకొంది ఓసారి అరవింద.

ఆ తర్వాత తన కల నిజం అవుతుందేమోనన్న ఓ రకమయిన భయం. నిజం కాకూడదా అన్న ఓ రకమయిన కోరిక అరవిందను ఆవహించాయి.

ఆ రచయిత సీరియల్ సాగుతున్నన్ని రోజులు ఆ రచయిత తనకు మరింత సన్నిహితమవుతున్నట్లు క్రమ క్రమంగా ఆతని సాన్నిహిత్యాన్ని తాను వాంఛిస్తున్నట్లు భావన అధికం అయింది.

ఆరోజు మొదలుకొని అరవింద మనసులో ఆ రచయితకో స్థావరం ఏర్పడిపోయింది.

ఆ రోజు మొదలుకొని అరవిందకు అరుగు ప్రక్కన నిలబడ్డ వ్యక్తి ప్రతిరోజూ అదే టైముకు బస్సుకోసం వేచియుండడం కనపడుతూనే ఉంది.

అరవింద మనో నేత్రాలకు ఆ రచయిత రూపం గోచరిస్తోంది. అరవింద మామూలు కళ్ళెదుట ఆ అరుగుపక్క వ్యక్తి కనపడుతూనే వున్నాడు.

అరవింద అభిమాన రచయిత సీరియల్ అయేసరికి ఆరు నెలలు పట్టింది.

ఆరు నెలల్లోనూ అరుగుపక్క నిలబడ్డ వ్యక్తి అంతకంతకూ నీరసించిపోతున్నాడు.

ఆఖరికి ఓ వారంతో ఆ సీరియల్ పూర్తయిపోయింది.

అరవిందకు మనసంతా ఏదోలా అయిపోయింది. తనకు ఇష్టమైన వ్యక్తి తనకు దూరమైపోయినట్లు బాధపడింది.


**బ్యాంక్ రిక్రూట్‌మెంట్ పరీక్ష**

స్టేట్ బ్యాంక్ మరియు ఇతర జాతీయ బ్యాంకులచే నిర్వహించబడు క్లరికల్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ మరియు ప్రొబేషనరీ ఆఫీసర్ల రిక్రూట్‌మెంట్ పరీక్షలకు మాచే ఆరు వారాలలో ఉన్నతమైన శిక్షణ పొందండి, మీ ఉద్యోగావకాశాలను మెరుగుపరచుకొనండి.

వివరాలకు :

**ఒరియన్ కంప్యూటర్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్**

1–8–27/17, చిక్కడపల్లి, హైద్రాబాదు–500020.



మీ తెలివితేటలు ఉపయోగించుకోండి
బహుమతులను గెలవండి

1వ బహుమతి
రు. 2,000
నగదు
ఇంకా ఇతర
ఆకర్షణీయమైన బహుమతులు

2వ బహుమతి
టేప్ రికార్డర్ లేదా
రు. 1000 నగదు

3వ బహుమతి
పుస్తకాలు లేదా
జపాన్ మోడల్
ట్రాన్సిస్టర్
(సగం ధరకు)



ఢిల్లీ న్యాయపాలనా పరిధికి లోబడి ఉంటుంది. EXAMPLE

2 + 17 + 14 + 5 = 38
12 7 8 11
9 10 13 6
15 4 3 16



మీరు చేయవలసింది నమూనాలో చూపించిన విధంగా తెల్ల కాగితం మీద పదహారు ఖాళీ గళ్ళు తయారు చేయండి నిలువుగా, అడ్డంగా, వాలుగా కూడితే మొత్తం 42 (నలభై రెండు) వచ్చేందుకు విలుగా 3 (మూడు) నుంచి 18 (పద్దెనిమిది) వరకు అంకెలను వాడండి. ఈ అంకెలను ఒకసారి మాత్రమే వాడాలి. ఫలితం తెలిసిన వెనువెంటనే, పోస్టేజి, పేకింగ్ ఖర్చులకు డబ్బు డిపాజిట్ చేయవలసిందిగా విజేతలకు తెలియపరుస్తారు. ఒక కుటుంబం నుంచి ఒక్క ఎంట్రీ మాత్రమే స్వీకరిస్తారు. మొట్టమొదటగా అందిన ఎంట్రీకి రు. 101/- నగదు బహుమతి ఇస్తారు. ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా ఎంట్రీలు అందాలి.

**NATIONAL BOOKS (TL)** East Park Road, Karol Bagh, New Delhi-5.

కొన్ని వారాలపాటు ఆ రచయిత రచనలు రాలేదు

కాని అరుగుపక్క మనిషి అలాగే కనపడు తున్నాడు.

కొన్నాళ్ళకు వీక్లీలో ప్రకటన కనపడింది.

'కొత్త సీరియల్ ప్రారంభం' అంటూ.

అరవింద ముఖం విప్పారింది.

సీరియల్ ప్రారంభమయింది. ప్రారంభం లోనే అరవింద హృదయాన్ని ఆకట్టుకొంది ఆ సీరియల్.

వీక్లీ తీసుకోడానికి వీధిలోకొచ్చిన అరవిందకు అరుగుపక్కన మనిషి చాలా నీరసంగా, బలహీనంగా, నిలబడలేనంతగా వున్నట్టు కన్పించింది.

ఈ ఏడాది కాలంలో ప్రతిరోజూ అదే టైముకు అరుగుపక్కన అదే ఆకారంలో ఆతన్ని చూడ్డం అరవిందకు ఓ అలవాటయి పోయింది.

అలా చూడగా చూడగా ఆతనంటే చిరాకు పోయి ఓ రకమయిన సానుభూతి కలిగింది.

"పాపం! ఎన్ని కష్టాల్లో వున్నాడో, ఎవరూ తోడు లేరేమో, ఒంటరిగాడేనేమో!" అనుకుంది ఓసారి.

అలవాటుగా ఆ రోజూ వీక్లీ తీసుకుంది అరవింద.

వీక్లీ మొదటి పేజీలో బ్లాకు కట్టి వేసిన ప్రకటన కళ్ళబడగానే మూర్ఛవచ్చినంత పనయింది అరవిందకు.

" 'మనసులో మధన' సీరియల్ రచయిత శ్రీ.... అకాల మరణం చెందారని మా పాఠకులకు తెలియచేయడానికి చాలా చింతిస్తున్నాము. ఇతర వివరాలు ఫొటో వచ్చేవారం ఇదే పత్రికలో ఇదే స్థానంలో ప్రకటిస్తాం"

అరవింద కళ్ళవెంబడి అప్రయత్నంగా నీళ్ళు కారాయి. మనసంతా కకావికలై పోయింది. ఏదో శూన్యం ఆవరించినట్లనిపించింది. ఏదో వెలితి ఏర్పడినట్లు ఫీలయింది. విచారంగ వీధి గుమ్మంలోకొచ్చి చూసింది. అరుగుపక్కన మనిషి కనబడలేదు ఆ రోజు.

అప్పుడు గుర్తొచ్చింది అరవిందకు ఆ అరుగుపక్క మనిషీ అయిదు రోజులనుంచీ కనపడ్డంలేదు.

అరవిందకు అంతా అయోమయంగా వుంది.

తన అభిమాన రచయిత అకాల మరణం? తన సానుభూతి పొందుతున్న వ్యక్తి అదృశ్యం.

ఏమిటీ వైపరీత్యం.

ఏమిటీ రెండు సంఘటనలకూ సారూప్యం! అరవిందకు ఆ రోజునుంచీ అన్నం సహించ లేదు.

మళ్ళీ వారం వీక్లీ వచ్చేదాక ఎలా గడపాలో అర్థం కావటంలేదు. ఆ వీక్లీలో వివరాలు తెలుస్తాయి.

ఎవరు బాధపడినా, ఎవరు సంతోషించినా కాలానికేం పట్టదు. అందుకని దాని దోవన అది సాగిపోయింది.

వారం తిరిగింది.

మళ్ళీ వీక్లీ వచ్చింది.

ఆత్రంగా కవరు పేజీ తిప్పింది అరవింద.

నల్ల బార్డరుతో ప్రచురించిన 'మనసులో మధన' రచయిత ఫొటో- రోజూ అరుగుపక్క నిలబడే వ్యక్తి ఫొటోయే!

అంతే!

అరవింద అందుకోబోయిన స్వర్గం జారి పోయింది.

❋